పత్రికప్రకటన కాకినాడ అక్టోబరు 17, 2019

నెల రోజుల్లో పారిశుద్ధ్యం పూర్తిస్థాయిలో మెరుగుపడాలి.

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తడి, పొడి చెత్త సేకరణ జరగాలి.

కాకినాడ, పెద్దాపురం డివిజన్ల సమీక్షలో కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి

జిల్లాలో సీజనల్ వ్యాధిలైన మలేరియా, డెంగ్యూ వ్యాధులను అరికట్టడానికి పారిశుద్ధ్య పనులను పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్‌రెడ్డి సూచించారు. గురువారంనాడు కాకినాడ కలక్టరేట్‌లో స్పందన గ్రీవెన్స్ హాల్‌లో కాకినాడ, పెద్దాపురం డివిజన్ల సమీక్షా సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులలో భాగంగా ప్రతీ గ్రామం, పట్టణాల్లో తడి, పొడి చెత్తను వేరుచేసి, తడిచెత్త ద్వారా సేంద్రియ ఎరువుల తయారీని సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ల ద్వారా తయారు చేయాలని, పొడిచెత్తను తరలించడానికి ఏజన్సీలను టెండర్ల ద్వారా ఖరారు చేయాలన్నారు. ఈ మేరకు గ్రామాలలో ఉన్న గ్రీన్ అంబాసిడర్స్ మరియు యంత్ర సామాగ్రిని వినియోగించాలని, ఫాగింగ్ కూడా పూర్తి స్థాయిలో జరగాలని సూచించారు. జిల్లాలో వై.యస్.ఆర్. రైతుభరోసా పథకం పై కలక్టరు సమీక్షిస్తూ జిల్లాలో 60 వేల ఖాతాలు ఆధార్ మంజూరు చేయవల్సి ఉందని, ఈ రైతులకు ఆధార్ లింకేజి కోసం గ్రామ సచివాలయాల్లో సహకారం అందించాలని సూచించారు. అదే విధంగా ప్రజా సాధికార సర్వే, బ్యాంక్ అక్కౌంట్ల అనుసంధానం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ఇటీవలే నియమితమైన సచివాలయాల కార్యదర్శుల సేవలను వివిధ పథకాల అమలులో వినియోగించాలన్నారు. గ్రామంలో మరియు వార్డులలో ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కలక్టరు సూచించారు. స్పందన ప్రజా పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారుల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించాలని, మండల స్థాయిలో పరిష్కారం కానివి డివిజన్ మరియు జిల్లా స్థాయికి పంపాలన్నారు. అదే విధంగా ఆర్ధిక అవసరతలేని సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలక్టరు సూచించారు. జిల్లాలో నూతన ఇసుక విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఇసుక పాలసీలో ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలన్నారు. నాన్ ఆక్వా జోన్ లో ఉన్న చేపల చెరువులను పరిశీలించాలని కూడా కలక్టరు ఆదేశించారు.

**గుడా పరిధిలోని గృహ నిర్మాణ లబ్దిదారుల డిపిఆర్ సిద్ధం చేయండిః**

జిల్లాలోని గుడా పరిధిలోని గ్రామాల్లోని గృహ నిర్మాణ లబ్దిదారులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చేఆర్ధిక సహాయం పొందటం కోసం సమగ్ర ప్రోజెక్ట్ నివేదిక (డి.పి.ఆర్.) సిద్ధం చేయాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సూచించారు. గృహ నిర్మాణ శాఖపై జరిగిన సమీక్షలో కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గృహ నిర్మాణ నివేశన స్థలాలు పొందే లబ్దిదారులు 3 లక్షలు మంది ఉంటారని, వీరిలో 2లక్షల వరకు గుడా పరిధిలోని గ్రామాల్లో ఉంటారని, వీరికి ఒక్కొక్కరికీ 1.50 లక్షల రూపాయలు ఆర్ధిక సహాయం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుందని కలక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జేసి లక్ష్మీశ, డిఆర్ఓ సిహెచ్‌సత్తిబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ)